విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

బుధవారం 26 జూన్ 2024 8పేజీలు

కుప్పంలో చంద్రబాబుకి ఘన స్వాగతం

విశాలాంధ్ర - కుప్పం: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన సొంత నియోజక వర్గం కుప్పంలో రెండ్రోజుల పర్యటనలో భాగంగా మంగళ వారం ప్రత్యేక హెలికాప్టర్ పి ఈ ఎస్ మెడికల్ కాలేజీ హెలిప్యాడ్ కు చేరు కున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రికి జిల్లా అధికార యంత్రాంగం ఘన స్వాగతం పలికారు.

2

రాష్ట్ర ప్రజల భవిష్యత్తును

తిరగ రాయబోతున్నాం

– సీఎం నారా చంద్రబాబు నాయుడు

విశాలాంధ్ర - కుప్పం: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన సొంత నియోజక వర్గం కుప్పంలో రెండ్రోజుల పర్యటనలో భాగంగా మంగళ వారం ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రజలకు అభివాదం చేస్తూ దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహంకు పూలమాల తో నివాళి అర్పించారు. కుప్పం ప్రజలందరికీ శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నానని తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా ముఖ్యమంత్రి చంద్ర బాబు మాట్లాడుతూ 9వ సారి ఎమ్మెల్యేగా గెలిచాను ఇందులో 8 సార్లు కుప్పం నుంచే ఎమ్మెల్యేగా గెలిపించారు. మళ్లీ జన్మంటూ ఉంటే కుప్పం ముద్దుబిడ్డగానే పుడతానన్నారు. కుప్పం ప్రజలకు రుణపడివున్నానన్నారు. 164 మంది ఎమ్మెల్యేలను రాష్ట్ర ప్రజలు గెలిపించారు.

2

గంజాయి, ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు

యు.ఐ కేసులు, అరెస్టు పెండింగ్ లేకుండా కష్టపడి పనిచేయాలి : జిల్లా ఎస్పీ

8

కుప్పంలో చంద్రబాబుకి ఘన స్వాగతం

(మొదటి పేజీ తరువాయి) జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జేసీ పి.శ్రీనివాసులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా శాసన సభ్యులు, పెద్దయెత్తున తరలివచ్చిన ప్రజా ప్రతినిధులు, తెదేపా శ్రేణులు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. రోడ్డు మార్గాన వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని చూసేందుకు తరలివచ్చిన అభిమానులు, పూలవర్షం కురిపిస్తూ మంగళహారతులతో మహిళలు స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక వాహనంలో రోడ్డు మార్గాన శాంతిపురం మండలం చెల్లిగాని పల్లి వద్ద హంద్రీనీవా కాలువను పరిశీలించారు. చిన్నారి దొడ్డి వద్ద హంద్రీనీవా కాలువ ను పరిశీలించిన అనంతరం. రోడ్డు మార్గాన ప్రత్యేక వాహనంలో వెళుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి గారిని చూసేందుకు ప్రజానీకం భారీగా తరలి వచ్చారు. ప్రజలను కలిసేందుకు ప్రత్యేక వాహనం నుండి దిగి ప్రజల సమస్యలను ఆలకించారు. సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. శాంతిపురం మండలం తుమిసి వద్ద విభిన్న ప్రతిభావంతురాలు చైతన్య తనకు హార్ట్, కిడ్నీ ప్రాబ్లం ఉందని ముఖ్యమంత్రివర్యులకు విన్నవించుకోగా ఆ మహిళకు సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కడపల్లి వద్ద నిర్మాణంలో ఉన్న తన సొంత నివాసం నిర్మాణ పనులను పరిశీలించారు. వర్క్ ఇంజనీర్ల నుంచి పని వివరాలు అడిగి తెలుసుకున్నారు.

తిరగ రాయబోతున్నాం

(మొదటి పేజీ తరువాయి) రాష్ట్ర ప్రజల భవిష్యత్తు ను తిరగ రాయబోతున్నాం యువత, మహిళలు, బలహీనవర్గాలకు అవకాశం ఇచ్చాం. కేబినెట్ లో 8మంది బీసీలకు అవకాశం ఇచ్చాం అన్నారు. ప్రజాక్షేత్రం లోకి వెళ్లేముందు మీ ఆశీస్సుల కోసమే కుప్పం వచ్చా , వచ్చే ఐదేళ్లలో కుప్పం ప్రజల రుణం తీర్చుకుంటా కుప్పంను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. 1994 - 2004 , 2014 - 2019 వరకు ఎంతో అభివృద్ధి చేశాం. ఔటర్ రింగ్ రోడ్డుతో పాటు లింకు రోడ్లు వేస్తాం . పరిశుభ్రమైన నగరంగా కుప్పం ను తీర్చిదిద్దుతా, కుప్పం మునిసిపాలిటీ ని అభివృద్ధి చేసి. కుప్పంను మోడల్ మున్సిపాలిటీగా తయారుచేస్తాం. ఎన్టీఆర్ సుజల స్రవంతి ద్వారా మళ్లీ మినరల్ వాటర్ ఇస్తాం. హంద్రీ-నీవా కాలువను ఇప్పుడే పరిశీలించాం ఈ సంవత్సరం కృష్ణా జలాలు తీసుకొని వస్తాం. రాబోయే రోజుల్లో కుప్పం లో కరువు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటాం.అన్ని చెరువులకు నీరు నింపుతాం. సాగునీరు ఇస్తే బంగారం పండించే రైతాంగం కుప్పం లో కలరు. కుప్పంలో అన్నిరకాల పంటలూ పండుతాయి. టమేటా కు సంబంధించి తక్కువ ఖర్చు తో ఎక్కువ నిల్వ చేసే కోల్డ్ స్టోరేజ్ ల ఏర్పాటు చేస్తాం. కూరగాయలు,పండ్లు,పూలు పండించే రైతాంగం తో సొసైటి ఏర్పాటు చేసి విదేశాలకు పంపేందుకు వీలైనంత తొందరలోనే కుప్పంకు విమానాశ్రయం తీసుకొని వస్తాం. కుప్పం నుంచి ఎయిర్ కార్గో ద్వారా విదేశాలకు పంపిస్తాం. పాడి పరిశ్రమ లో భాగంగా 10 లక్షల పాల సేకరణ కు చర్యలు, పాడి తో కోళ్లు,గొర్రెలు పెంపకం కు చర్యలు తీసుకొంటాం. పేదరిక నిర్మూలనలో కుప్పం దేశానికి ఆదర్శం గా కావాలి. కుప్పం అభివృద్ధి కి డెవలప్మెంట్ అథారిటీ ఏర్పాటు చేస్తామని అని అన్నారు. అన్ని మారుమూల గ్రామాలకు నెట్ వర్క్ ఏర్పాటు వచ్చేలా చేస్తాం. గంజాయి రహిత రాష్ట్రం గా చేస్తాం అన్నారు. సంకల్పం మంచిది అయితే దేవుడు కరుణిస్తాడు అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అన్నారు. బహిరంగ సభకు అధిక సంఖ్యలో ప్రజలు, తెదేపా కార్యకర్తలు, నేతలు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో ఎచ్చెర్ల శాసనసభ్యులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని మంగళవారం ఎచ్చెర్ల శాసనసభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. ఆలయ అధికారు లుఈయనకు స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

జగన్ విధానాలతోనే ప్రతిపక్ష హొదా పోయింది

-బీజేపీ నేత మేళాగారం సుబ్రహ్మణ్యంరెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జగన్ విధానాలతోనే ఆ పార్టీ ప్రతిపక్ష హొదా అర్హత కోల్పోవాల్సి వచ్చిందని బీజేపీ శ్రీకాళహస్తి అసెంబ్లీ కో-కన్వీనరు మేళాగారం సుబ్రహ్మణ్యంరెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీకి కేవలం 11 సీట్లు మాత్రమే రావడంతో ప్రతిపక్ష హొదా కోల్పోయిందన్నారు. ఇందుకు జగన్ అధికారంలో ఉన్నపుడు వ్యవహరించిన తీరే కారణమన్నారు. అపుడు అలా చేసి ప్రతిపక్ష హొదా కోల్పోవడంతో ఆందోళన చెందడం సరికాదన్నారు. జగన్ అధికారంలో ఉన్నపుడు ప్రజాస్వామ్య వ్యవస్థలను పూర్తిగా నాశనం చేశారన్నారు. ఇప్పుడు సొంత అవసరాలు కోసం హక్కులు, హొదాలు కోరడం సరికాదన్నారు. జగన్ ఇకనైనా తన విధానాలు మార్చుకోవాలని సుబ్రహ్మణ్యంరెడ్డి హితవు పలికారు.

వీధి వర్తక వ్యాపార చట్టాన్ని పకడ్బందీగా అమలు పరచాలి

: సీపీఐ జిల్లా కార్యదర్శి పి.మురళి డిమాండ్

ఆక్రమణల తొలగింపు పేరుతో పేదల కడుపులు కొట్టొద్దు : ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాధాకృష్ణ

విశాలాంధ్ర - తిరుపతి : ఫుట్ పాత్‌లను ఆక్రమించి పర్మినెంట్ కట్టడాలను పార్కింగ్‌లో కలిపివేయడం గత అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ధంధాలపై, పేదలపై దౌర్జన్యం చేస్తూ మామూల్లు వసూలు చేస్తున్న వారిపై ఉక్కు పాదం మోపడాన్ని ఏఐటియుసి స్వాగతిస్తున్నామన్నారు. ఆక్రమణ ప్రాంతాలలో పర్యటించిన సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణలు వీధివిక్రయదారులకు భరోసా కల్పించిన నాయకులు తిరుపతి నగర పరిధిలో కార్పొరేషన్ అధికారులు మరియు పోలీసుల సహకారంతో రైల్వే స్టేషన్ బస్టాండు టీటీడీ విశ్రాంతి గృహాల సముదాయాల వద్ద ఆక్రమణల తొలగింపు ను ఏఐటియుసి తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. 2014 వీధి వర్తక వ్యాపార చట్టం ఉన్నప్పటికీ తిరుపతి నగర పరిధిలో వ్యాపారం చేస్తున్న వ్యాపారస్తులపై దౌర్జన్యం చేయడం సరైనది కాదని వారికి ప్రత్యామ్నాయ స్థలాలు చూపెట్టి ఖాళీ చేయించడానికి స్వాగతిస్తుందని అలా కాకుండా అధికార పార్టీ నాయకుల మెప్పుకోసం ఇలా వ్యవహరించడాన్ని ఏఐటియుసి తీవ్రంగా వ్యతిరేకిస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి వి.మురళి , ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి . కె.రాధాకృష్ణలు అన్నారు. తిరుపతి కార్పొరేషన్ అధికారులు పోలీసులు నగర పరిధిలో గల ఫుట్ పాత్ ల ఆక్రమణల తొలగింపు ను ఏఐటియుసి, సిపిఐ నాయకులతో కలిసి పర్యటించారు వీధి వర్తక వ్యాపారస్తులకు భరోసాను కల్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైల్వే స్టేషన్ బస్టాండు టీటీడీ వసతి గృహాల సముదాయాల వద్ద పక్కాగా ఫుట్ పాత్రను ఆక్రమించుకొని పెద్ద పెద్ద హొటల్లు పార్కింగ్ స్థలాలుగా టీ కేఫ్ లుగా పర్మినెంట్ సెంటర్ల నిర్మాణం తొలగించటాన్ని గత అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ పరిసర ప్రాంతాలలో షాపులు పెట్టి షాపు వర్కర్స్ వద్ద నుండి రోజు వారి దందాలు వసూలు చేయడానికి ఏఐటీయూసీ గతం నుండి తీవ్రంగా వ్యతిరేకిస్తుందని దీనిని అదుపు చేయటానికి అధికారులు చేసే ప్రతి ప్రయత్నానికి ఏఐటియుసి స్వాగతిస్తుంది అండగా నిలుస్తుంది అని ఆయన అన్నారు.తిరుపతి నగరంలో ఐదువేల మందికి పైగా వీధి వరసక వ్యాపారస్తులు పలు ప్రదేశాలలో వ్యాపారం చేయించుకుంటున్నారని వీరందరికీ గతంలో మునిసిపల్ అధికారులు 2014 వీది వర్తక వ్యాపార చట్టానికి లోబడి సర్వే నిర్వహించి గుర్తింపు కార్డులు ఇవ్వడం జరిగిందని అవి ఇంకా పూర్తి కాలేదని ఆ గుర్తింపు కార్డులు ఇంకా మునిసిపల్ కార్యాల యంలో మగ్గుతున్నాయని వాటిని సర్వే నిర్వహించి అర్హులైన వీధివర్తక వ్యాపారస్తులకు అందివ్వాలి అని ఏఐటియుసి డిమాండ్ చేస్తుందని అలాగే తిరుపతి నగర కార్పొరేషన్ కట్టిస్తున్న షాపులలో వీధి వర్తక వ్యాపారస్తులకు కేటాయించా లని నైట్ ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేయడానికి అవకాశాలు కల్పించాలని. మునిసిపల్ కాంట్రాక్టర్ వీధివర్తక వ్యాపారస్తుల వద్ద నుండి గేట్ వసూల్ చేయడాన్ని రద్దు చేయాలని ప్రత్యా మ్నాయ స్థలాలు చూపెట్టాలని వీధి వర్తక వ్యాపార చట్టాన్ని తిరుపతి కార్పొరేషన్ పరిధిలో పగడ్బందీగా అమలు పరచాలని అందుకోసం చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.

లేనిప క్షంలో వీధి వర్తక వ్యాపారాలు చేసుకుని జీవనం సాగిస్తున్న అందరినీ సమీకరించి కార్పొరేషన్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్ర మాలు నిర్వహిస్తామని వారు హెచ్చ రించారు. ఈ కార్యక్రమ ంలో సిపిఐ నగర కార్యదర్శి విశ్వనా థం. ఏఐటీయూసీ తిరు పతి నగర ప్రధాన కార్యదర్శి ఎన్.డి. రవి వీధి వర్తక కార్మిక ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ శివకు మార్, అల్లాబకస్,ఆర్.వి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

హొటళ్లపై రెవెన్యూ అధికారులు తనిఖీలు

ఫ్రీజర్‌లో నిల్వ ఉంచిన మాంసం

ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న హొటల్ యజమానులు

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : తిరుపతి జిల్లా సూళ్లూ రుపేట లోని డాబాలు ,హొటళ్లపై మంగళ వారం ఆర్డిఓ చంద్ర ముని ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వ హిం చారు. పలు హొటల్లో నిల్వ ఉంచిన మాంసాన్ని, బాగా మరిగి నల్లగా ఉన్న నూనె, నాసిరకం కూరగాయలు, ఫ్రిజ్లో నిల్వ ఉంచి వ్యాపారం చేస్తు న్నారని దానివల్ల ప్రజలు అనారోగ్యం పాలవుతారని తెలిపారు. జిల్లా పాలనాధికారి ఆదేశాల మేరకు ఈ తనిఖీలు నిర్వహి స్తున్నామని ఆర్డిఓ చంద్రముని తెలిపారు. సులూరుపేట లోని పలు హొటల్లో శుభ్రత లేకుండా హొటల్ నడుపుతున్న రెండు హొటల్లు సీజ్ చేశామని తెలిపారు. ఫ్రైడ్ రైస్ షాపులు, పలు హొటల్లు ఏరోజు కారోజు మాంసాన్ని వినియోగించాలని, అలా మిగిలిన మాంసాన్ని బయట పడవేయాలని అలాకాకుండా ఫ్రిజ్లో నిల్వ ఉంచి మరుసటి రోజు నిల్వ ఉంచిన మాంసాన్ని హొటల్లో ఉపయోగిస్తే వారిపై తగిన చర్యలు చేపడతామని హొటల్ ను కూడా సీజ్ చేస్తామని హొటల్ యజమానిలకు ఆర్డిఓ చంద్రముని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో సూళ్లూరుపేట తాసిల్దార్ గోపాలకృష్ణ, సులూరుపేట మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాదు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

బోయకొండ ఉండి లెక్కింపు మరోసారి వాయిదా

విశాలాంధ్ర - చౌడేపల్లి : క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో ఉండి లెక్కింపు మరోసారి వాయిదా వేశారు గతంలో ఈ నెల 13న హుండీ లెక్కింపు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు అయితే కొన్ని అనివార్య కారణాలవల్ల 26 కు వాయిదా వేశారు మంగళవారం మరల 29కి వాయిదా వేస్తున్నట్లు బోయకొండ అధికారులు తెలిపారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే

కఠిన శిక్ష తప్పదు : ఎస్ఐ

విశాలాంధ్ర-తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామీణ ప్రాంతాల్లో వెంచర్ల వద్ద వివిధ బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే కఠిన చర్యలు తప్పు అని తిరుపతి రూరల్ ఎస్సై.నాగేంద్రబాబు మంగళవారం తెలియజేశారు.ప్రతిరోజు తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగు వద్దని గ్రామీణ ప్రాంతాల్లో కూడా అవగాహన కార్యక్రమాన్ని. నిర్వహించడం జరుగుతున్నదని వివరించారు.బహిరంగ ప్రదేశాల్లోమద్యం తాగే వారిని గుర్తించి 14 మందిని సోమవారం కోర్టుకు హాజరుపరచగా వారికి జరిమానా కూడా కోర్టు విధించడం జరిగిందని తెలియజేశారు.బహిరంగ ప్రదేశాల్లోమద్యం తాగే ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతాల్లో నిరంతరంబ్లూ కోర్ట్ సిబ్బందితోపాటు పోలీస్ సిబ్బంది నిరంతరం పెట్రోలింగ్ చేస్తున్నామన్నారు. మద్యం తాగి ఘర్షణలకు పాల్పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు.అలాగే పాత కక్షలను గుర్తుపెట్టుకుని మద్యం తాగిన సమయంలో ఘర్షలపాల్పడటం లాంటిది చేస్తే సహించేది లేదన్నారు.పోలీసులకు గ్రామీణ ప్రాంత ప్రజలు సహకరించాలని ఎస్ఐ నాగేంద్రబాబు తెలియజేశారు.మద్యం తాగి సెల్ ఫోన్ లో మాట్లాడటం లాంటివి చేయొద్దని,హైవే ప్రాంతాల్లో వాహనాలు వేగంగా నడిపి ప్రమాదాలకు గురికావద్దని తెలిపారు.

గిరిజన బాలికల గురుకులం ప్రిన్సిపాల్‌గా దామోదర్ నాయుడు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణం తెలుగుగంగ కాలనీలో గల గిరిజన బాలికల గురుకులం పాఠశాల ప్రిన్సిపాల్‌గా మంగళవారం దామోదర్ నాయుడు బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఇంతవరకు బుచ్చినాయుడు కండ్రిగలో గల ఏకలవ్య గురుకులంలో పని చేసేవారు. గిరిజన బాలికల గురుకులంలో ఇంతవరకు ఇన్ ఛార్జి ప్రిన్సిపాల్ గా విజయలక్ష్మి వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన దామోదర్ నాయుడు మాట్లాడుతూ గిరిజన బాలికల గురుకులంలో విద్యార్థులకు ప్రభుత్వపరంగా వస్తున్న అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. గురుకులంలో చదివిన విద్యార్థులు నేడు ఉన్నత స్థానంలో పేరు ప్రఖ్యాతలు పొందుతున్నారన్నారు. విద్యార్థి దశ నుంచి క్రమశిక్షణ, పట్టుదల ఉంటే ఉన్నత శిఖరాలను అందుకోవచ్చన్నారు. కార్పొరేట్ స్థాయి విద్య నేడు గురుకుల పాఠశాలలో అందిస్తున్నామని తెలిపారు.

బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటినగరంలోనే గ్రామ దేవత అయిన శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పుష్పాలతో అమ్మవారిని అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పిం చారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల నుండి అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. మహిళా భక్తులు పొంగులు పెట్టి అంబలి పూసి మొక్కులు తీర్చుకున్నారు. అభక్తులకు అమ్మవారి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కే ప్రసాద్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలి, కార్యదర్శి చంద్రశేఖర్, వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగుల వితరణ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం ముచ్చివోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బెంగళూరుకు చెందిన నావల్ హోప్ ఫౌండేషన్ వారు మంగళవారం 200 స్కూల్ బ్యాగులు వితరణగా ఇచ్చారు. ఈ సందర్భంగా హోప్ ఫౌండేషన్ సీనియర్ మేనేజర్ దీపక్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ వారికి ఉన్నంతలో అవసరంలో ఉన్న వారిని ఆదుకోవా లన్నారు. అదే స్ఫూర్తితో తమ హోప్ ఫౌండేషన్ కరోనా సమయంలో ఆహార పంపిణీ... ఇతర సమయాల్లో విద్యార్థుల అభివృద్ధి కోసం విద్యా వస్తువులను అందజేస్తున్నట్టు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ బాబు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటినగరం స్కంద పుష్కరిణి సమీపం కుమారగిరి ఐ వెలసి ఉన్న శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పుష్పాలతో అలంకరించి దర్శన భాగ్యం కల్పించారు. స్వామి వాణి దర్శించుకోవడానికి వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా సుబ్రమణ్య స్వామి కి హరో హర అంటూ నినాదాలు చేపట్టి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కేశవరెడ్డి, కమిటీ సభ్యులు పయని రెడ్డి భక్తులు పాల్గొన్నారు.

రోడ్డు పనులను పరిశీలించిన అధికారులు

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు పట్టణం నేతాజీ రోడ్డు ప్రధాన మార్గంలో మండపం వద్ద రోడ్డు మలుపును మండల అధికారులు పరిశీలించారు.మంగళవారం ఎంపీడీవో చంద్రశేఖర్,సీనియర్ అసిస్టెంట్ శివయ్య,పంచాయతీ సెక్రటరీ రవిమునికుమార్,ఆర్అండ్బి ఏఈ ఇజ్రాయిల్ తదితరులు నేతాజీ రోడ్డు మలుపును పరిశీలించడం జరిగింది.కాగా దశాబ్ద క్రితం డబుల్ రోడ్డు నిర్మాణంలో భాగంగా రాష్ట్ర హైవే అధికారులు ఇక్కడ సిమెంట్ రోడ్డును నిర్మించారు.అయితే రోడ్డు నిర్మాణం పూర్తయిన తర్వాత మలుపు వద్ద రోడ్డుకు ఇరువైపుల పిట్ట గోడలను నిర్మించకుండా సంబంధిత గుత్తేదారుడు చేతులెత్తేశారు.ఈ నేపథ్యంలో వైయస్సార్ విగ్రహం మలుపు వద్ద సైడ్ పిట్టగోడలు లేకపోవడం,డ్రైనేజీ కాలువ ఉండటంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలు ముందుకు వెళ్లాలంటే వీలుకాని పరిస్థితి ఏర్పడింది. దీంతోపాటు ద్విచక్ర వాహనదారులు కూడా పలుమార్లు డ్రైనేజీ కాలువలో పడి గాయాలు పాలైన సంఘటన అనేకం ఉన్నాయి.దీనిపై పలుమార్లు పత్రికల్లో ప్రత్యేక కథనాలు రావడంతో ఉన్నతాధికారులు ఎట్టకేలకు స్పందించారు.ఈ నేపథ్యంలో ఇక్కడ రోడ్డుకి ఇరువైపులా పిట్ట గోడలను నిర్మించి ప్రమాదాన్ని నివారించడానికి ప్రతిపాదనను సిద్ధం చేస్తున్నట్టు ఈ సందర్భంగా ఎంపీడీవో చంద్రశేఖర్ పేర్కొన్నారు.

కబ్జాకోరల్లో పుదిపట్ల..!

వైసీపీ నేతలు,రెవెన్యూ సిబ్బందిఆక్రమణలు
కాలువలు,అనాధీనం భూముల్లో నిర్మాణాలు
నాడు అడ్డుకుంటే అక్రమ కేసులు,బెదిరింపులు

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలంలో చాలా పంచాయతీల్లో గత ఐదేళ్లగా ప్రభుత్వ భూములు, చెరువులు,కాలువలు కబ్జాకు గురయ్యాయి.అవినీతి మత్తులో కూరుకుపోయిన రెవెన్యూ సిబ్బంది సహకారంతో వైసీపీ చోటా నేతలు ఇష్టారాజ్యంగా ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్నారు.కోట్ల విలువ చేసే ఈ భూముల్లో యధేచ్చగా అక్రమ నిర్మాణాలు చేసుకున్నారు.ముఖ్యంగా పుదిపట్ల పంచాయతీని అయితే పూర్తిగా కబ్జాకోరల్లో ఒడిసిపట్టారు. అడ్డుకునేందుకు ప్రయత్నించిన సర్పంచ్ బడి సుధాయాదవ్,టీడీపీ నేతలను బెదిరింపులకు గురిచేశారు.అక్రమ కేసులు నమోదు చేశారు.రాజకీయ కక్ష సాధింపు చర్యలకు దిగారు.

కాలువను ఆక్రమించి....షెడ్డులు నిర్మించి..!

పుదిపట్ల పంచాయతీ సర్వే నెంబర్ 515 లో 1.85 ఎకరాల కాలువ పోరంబోకు ఉంది.పుదిపట్ల రజకుల కాలనీ నుంచి నందమూరి కాలనీ మీదుగా వెళ్తూ శేషాచలం అడవుల వరకు ఈ కాలువ విస్తరించి ఉంది.కోట్ల విలువ చేసే ఈ కాలువపై వైసీపీ నేతలు కన్నేశారు.వలంటీర్ గా పనిచేసిన వ్యక్తితో కలిసి పార్టీ నేతలు ముగ్గురు ఈ కాలువను ఆక్రమించారు.దౌర్జన్యంగా షెడ్డులు నిర్మించారు.విద్యుత్ కనెక్షన్లను సైతం తీసుకున్నారు.

అనాధీనం వైసీపీ పరం....!

పంచాయతీలోని సర్వే నెంబర్ 514 లో వంద సెంట్ల అనాధీనం భూమి ఉంది.దాదాపు రూ.2 కోట్ల విలువైన ఈ ప్రభుత్వ భూమిపై పంచాయతీకి చెందిన వైసీపీ నేతలు కన్నేశారు.ఓ దళితుడిని ముందు పెట్టి ఈ కోట్ల విలువైన భూమిని చెరపట్టారు.వాటాలు వేసుకుని మరీ అక్రమంగా షెడ్డులను నిర్మించారు.అక్రమ నిర్మాణాలు వెనుక మండలస్థాయి నేతకు భారీగా ముడుపులు ముట్టినట్లు పంచాయతీలో పబ్లిక్ టాక్.

అడ్డుకున్న సర్పంచ్‌పై బెదిరింపులు

పంచాయతీలో కాలువలు, ప్రభుత్వ భూముల ఆక్రమణలను సర్పంచ్ బడి సుధాయాదవ్,టీడీపీ నేతలు అడ్డుకున్నారు.రెవెన్యూ అధికారులకు సైతం ఫిర్యాదు చేశారు.అయితే అధికార మదంతో నాడు వైసీపీ నేతలు వారిని రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారు. బెదిరించారు. అక్రమ కేసులను బనాయించారు.సర్పంచ్,పంచాయతీ పాలక మండలి, టీడీపీ నేతలు ఎంతగా అడ్డుకున్నా బలవంతంగా వైసీపీ నేతలు ఆక్రమణలు యధేచ్చగా కొనసాగాయి.రాష్ట్రంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం,జిల్లాకు ఇన్‌ఛార్జ్ కలెక్టర్‌గా ఉన్న జేసీ ధ్యాన్‌చంద్ర సైతం పుదిపట్లలో జరిగిన కబ్జాలు, ఆక్రమణలపై దృష్టి సారించి, వాటిని తొలగించి, ప్రభుత్వ భూములు,కాలువలకు విముక్తి కలిగించాలని స్థానికులు కోరుతున్నారు.

ఏపీ ఆర్ సెట్ 2024 ఇంటర్వ్యూలు ప్రారంభం

పర్యవేక్షించిన కన్వీనర్ ప్రొఫెసర్ దేవప్రసాదరాజు

విశాలాంధ్ర - తిరుపతి: రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో పిహెచ్ డీ ప్రవేశానికి చేపట్టిన ఏపీ ఆర్ సెట్ - 2024 ఇంటర్వ్యూల ప్రక్రియ ఎస్ వి యూనివర్సిటీలో ప్రారంభమైంది. ఈ నెల 25 నుంచి 28 వ తేదీ దాకా ఈ కౌన్సిలింగ్ ప్రక్రియ సాగనుంది. ఇందులో భాగంగా కెమిస్ట్రీ, ఫిజిక్స్, ఎడ్యుకేషన్, అడల్ట్ ఎడ్యుకేషన్, ఉర్దూ, సంస్కృతం, హిందీ, ఇంటర్నేషనల్ ఏరియా స్టడీస్, జువాలజీ సబ్జెక్టులకు ఆయా విభాగాల్లోనే ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. ఈ ఇంటర్వ్యూల ప్రక్రియను ఏపీ ఆర్ సెట్ - 2024 కన్వీనర్ ప్రొఫెసర్ బి. దేవప్రసాదరాజు, కో- కన్వీనర్ ప్రొఫెసర్ హేమ పర్యవేక్షించారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన 12 యూనివర్సిటీల్లో ఇంటర్వ్యూల ప్రక్రియ ప్రశాంతంగా సాగుతోందని ఆయన చెప్పారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్టు ప్రొఫెసర్ దేవప్రసాదరాజు తెలిపారు. ఇంటర్వ్యూలు పూర్తయిన విద్యార్థులకు త్వరలోనే ర్యాంకులు కేటాయిస్తామని చెప్పారు. తదనంతరం చేపడతామని ప్రొఫెసర్ దేవప్రసాదరాజు వెల్లడించారు.

అభివృద్ధి పనులు పరిశీలించిన మున్సిపల్ రీజినల్ డైరెక్టర్

విశాలాంధ్ర - పుంగనూరు: మున్సిపల్ అనంతపురం రీజినల్ డైరెక్టర్ వివిఎస్ మూర్తి స్థానిక కమిషనర్ నరసింహ ప్రసాద్ రెడ్డి తో కలిసి పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ముందుగా పట్టణంలోని పుంగమ్మచెరువు కట్టపై నిర్మితమవుతున్న ట్యాంక్ బండ్ పనులను పరిశీలిం చారు. పనులను నాణ్యతతో చేయాలని ఎటువంటి రిమార్క్స్ వచ్చిన బిల్లులు చెల్లించడం కుదరదని కాంట్రాక్టర్‌కు హెచ్చరించారు. అదే విధంగా పనులను త్వరగా పూర్తి చేసి ప్రారంభం చేయ డానికి ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పట్టణంలో అభివృద్ధి పనులు పరిశీలించామన్నారు. ఈ పనులకు కావలసిన నిధులు ఎటువంటి కొరత లేదని ప్రభుత్వం తెలియజేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

వసతి గృహాలను పరిశీలించిన మేయర్

విశాలాంధ్ర - తిరుపతి: తిరుపతి చెన్నారెడ్డి కాలనీలో మంగళవారం ఉదయం ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ కళాశాల బాలికల వసతి గృహాలను కార్పొరేటర్లు, నగరపాలక అధికారులతో తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష పరిశీలించారు.సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ఫిర్యాదులపై మంగళవారం ఉదయం చెన్నారెడ్డి కాలనీలో ఉన్న బాలికల వసతి గృహాల లో బాత్రూములు , త్రాగునీరు, వంటగది ఆహార పదార్థాలను పరిశీలించారు. అక్కడున్న అధికారులను, బాలికలను అడిగి తెలుసుకున్నారు.వార్డెన్, అధికారులు వసతి గృహాల్లో ఉంటున్నారని వారికి నీరు సరిపోవడంలేదన్నారు. అధికారులతో సమీక్ష నిర్వహించి శాశ్వత పరిష్కారం చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పునిత వెంకటేష్, నాయకులు రాజేష్, వెంకటేష్, అరుణ్ కుమార్, డి.ఈ. స్రవంతి, శానిటరీ సూపర్వైజర్ చెంచయ్య, తదితరులు పాల్గొన్నారు.

విలువిద్య పోటీల్లో
ది స్కూల్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: విజయవాడలోని శాతవాహన కళాశాల ప్రాంగణంలో ఈ నెల 22 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించిన రాష్ట్ర స్థాయి అంతర జిల్లాల విలువిద్య పోటీల్లో శ్రీకాళహస్తి పట్టణంలోని ది స్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. ఈ విలువిద్య పోటీల్లో ది స్కూల్ కి చెందిన రాష్ట్ర స్థాయిలో కె.లోహిత రెడ్డి, అండర్- 13 విభాగంలో ప్రథమ స్థానం, అండర్- 15 విభాగంలో ద్వితీయ స్థానం... అలాగే ఎస్. పార్ధివ్ అండర్-15 విభాగంలో ద్వితీయ స్థానంలో నిలిచారు. విలువిద్య పోటీల్లో విజేతలైన కె. లోహిత రెడ్డి, ఎస్. పార్ధివ్ ను పాఠశాల కరస్పాండెంట్ జనార్ధనరావు జె.పవార్ మంగళవారం సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలువిద్యకు మంచి భవిష్యత్తు ఉందని, తమ విద్యార్థులు ఈ పోటీల్లో విజేతగా నిలవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.విశాల, ఉపాధ్యా య బృందం పాల్గొన్నారు.

విద్యా సామాగ్రి వితరణ

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం లోని వల్లిగట్ల పంచాయతీ కి చెందిన రైతు కె.కదిరప్ప కుమార్తె యోషిత కు 3 వ.సం.లో అడుగిడిన సందర్భంగా కూకటి వారి పల్లిలో గల ఎం.పి.పి.పాఠశాల లోని విద్యార్థిని విద్యార్థుల కు సుమారు 5 వేల రూ. ల విలువ గల పుస్తకాలు,పెన్నులు, పలకలు అందజేశారు. ఈ విధంగా పుట్టినరోజున ఇలాంటి కార్యక్రమాలు చేయడం వలన మాకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్.రమ ణయ్య, అధ్యాపకులు దామోదరం కుటుంబ సభ్యులు సరస్వతి ,నరసింహులు, నాగేశ్వ రమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబుకు స్వాగతం పలికిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర – కుప్పం: రెండు రోజుల కుప్పం పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి రాష్ట్ర రవాణా మరియు క్రీడల శాఖ మంత్రి రాం ప్రసాద్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. 2024 ఎన్నికల లో ఘన విజయం సాధించి ముఖ్యమంత్రి గా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి సారిగా సొంత జిల్లా సొంత నియోజకవర్గమైన కుప్పం రెండు రోజుల పర్యటన లో భాగంగా మంగళవారం మధ్యాహ్నం పి ఈ సి మెడికల్ కళాశాల నందు హెలిప్యాడ్ కు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, అనంతపురం రేంజి డిఐజి.షిమోషి,జిల్లా ఎస్పీ మణికంఠ చెందోలు, జాయింట్ కలెక్టర్ వి.శ్రీనివాసులు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, పలమనేరు,చిత్తూరు.గంగాధర నెల్లూరు, నగరి.సత్యవేడు, చంద్రగిరి ఎమ్మెల్యేలు యన్.అమరనాథ్ రెడ్డి,గుర జాల జగన్మోహన్, థామస్,గాలి బానుప్రకాశ్, కె.అదిమూలం, పులివర్త వెంకట ముని ప్రసాద్ (నాని) మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు,గౌనివారి శ్రీని వాసులు,మాజీ ఎమ్మెల్యేలు సి.కె .జయచంద్ర రెడ్డి,(సి.కె.బాబు) సుగుణమ్మ, బాబు,గాంధీ,పుంగనూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇం చార్జి చల్లా బాబు,తెలుగుదేశం పార్టీ నాయకులు సి ఆర్ రాజన్, నరసింహ యాదవ్,హేమలత,శ్రీధర్ వర్మ,జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ అభిమానులు ముఖ్యమంత్రి కి స్వాగతం పలికారు.

సీఎం చంద్రబాబు నాయుడుకు

ఘనంగా శ్రీధర్ వర్మ సన్మానం

విశాలాంధ్ర – తిరుపతి: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు మంగళవారం సీఎంగా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత మొట్టమొదటిసారిగా సొంత జిల్లాకు కుప్పం పర్యటన నిమిత్తం సందర్భంగా ఘనంగా స్వాగతం పలికి సన్మాన కార్యక్రమాన్ని రాయలసీమ మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ నిర్వహించారు. శ్రీధర్ ఎలా ఉన్నావ్ ఎన్నికల సందర్భంగా బాగా కష్టపడి పని చేశావు భవిష్యత్తులో గుర్తింపు ఉంటుందని భరోసా ఇచ్చారు.

ఉద్యోగాల సృష్టికర్త చంద్రబాబునాయుడు

విశాలాంధ్ర –శ్రీకాళహస్తి: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉద్యోగాల సృష్టికర్త అని తెలుగుదేశం పార్టీ నేతలు పలువురు చెప్పారు. మెగా డీయస్సీకి క్యాబినెట్ ఆమోదం తెలపడంతో మంగళవారం శ్రీకాళహస్తిలో చంద్రబాబునాయుడు చిత్రపటానికి టీడీపీ నేతలు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మెగా డియస్సీ, పెన్షన్ పెంపు, ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దు, అన్న క్యాంటిన్ పునరుద్ధరణ, నైపుణ్య గణన అమలు చేయడానికి ప్రమాణస్వీకారం రోజే సంబంధిత ఫైల్ పై సంతకాలు చేసిన ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలను మంత్రివర్గం ఆమోదం తెలిపడం హర్షణీయ మన్నారు. గత ఐదేళ్ల పాలనా కాలంలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లేకుండా చేసి... ఉద్యోగ కల్పనకు కనీస చర్యలు తీసుకోకుండా నిరుద్యోగులను బలవన్మరణాలకు ఉసిగొల్పి పైశాచిక ఆనందాన్ని పొందిన వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఎన్నికలలో నిరుద్యోగ యువత తగిన గుణపాఠం చెప్పారన్నారు. గడచిన ఐదేళ్ల కాలంలో ఒక్క డీయస్సీ కూడా వేయకుండా నిరుద్యోగులకు ద్రోహం చేశారన్నారు. పేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉండిన అన్న క్యాంటీన్ల మూసివేసి పేదల కడుపు కొట్టడం వంటి దుర్మార్గపు చర్య అన్నారు. జగన్మోహన్ రెడ్డి పైశాచిక పాలనను అంతం చేయడంలో భాగస్వాములైన ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బీసీ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి, శ్రీకాళహస్తి పురపాలక సంఘం మాజీ వైస్ ఛైర్మన్ మిన్నల్ రవి, మాజీ కౌన్సిలర్ డా.నివేదిత మోరె, బీసీ విభాగం శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, మైనారిటీ విభాగం తిరుపతి పార్లమెంటు నాయకుడు సయ్యద్ చాంద్ బాషా, షేక్ రియాజ్, బీసీ విభాగం నాయకులు పూల శేఖర్, శివ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానికి సీఎం ఆత్మీయ పలకరింపు

ఆరోగ్య పరిస్థితిపై ఆరా.... ఇంకొన్నాళ్ళు విశ్రాంతి తీసుకోవాలని సూచన

విశాలాంధ్ర –తిరుపతి రూరల్ / చంద్రగిరి :రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కుప్పంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. నారా చంద్రబాబు నాయుడు రెండు రోజుల పర్యటన నిమిత్తం మంగళవారం ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా కుప్పం లోని పి.ఈ.ఎస్ మెడికల్ కాలేజీ హెలి ప్యాడ్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని,తమ అధినేత నారా చంద్రబాబు నాయుడును మర్యాద పూర్వకంగా కలిశారు. చంద్రబాబు నాయుడు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానిని ఆప్యాయంగా పలకరించారు. ఆరోగ్యం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు.ఇంకా కొన్ని రోజులు విశ్రాంతి తీసుకోవాలని సూచిం చారు.చంద్రగిరి నియోజకవర్గ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. చంద్రగిరిని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని చంద్రబాబు మాట ఇచ్చారు. ప్రస్తుత విజయం ఆరంభం మాత్రమేనని దీనిని మరింత దీర్ఘకాలం కొనసా గించేందుకు కృషి చేయాలని ముఖ్యమంత్రి అన్నారు.నిత్యం ప్రజలతో మమేకమై వుండాలన్నరు.

బలవంతపు సెలవుకు బ్రేక్

చిట్టెచర్ల సర్పంచ్ పీఠంపై మళ్లీ చెంగమనాయుడు

చక్రం తిప్పిన ఎమ్మెల్యే పులివర్తి నాని

విశాలాంధ్ర –తిరుపతి రూరల్ : చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తనదైన రాజకీయ చాణీక్యాన్ని మొదలుపెట్టారు.అధికారంలో ఉన్నప్పుడు వైఎస్సార్‌సీపీ నేతలు చేసిన రాజకీయా లకు బలైన ప్రజాప్రతినిధులకు ఆయన బాసటగా నిలుస్తున్నారు.మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ...ఒప్పందాల పేరుతో సర్పంచ్‌లను బలవం తంగా సెలవుపై పంపించి, తన తొత్తులను అధికార పీఠంపై కూర్చోపెట్టారు.నిబంధనలకు విరుద్ధంగా జరిగిన ఈ విధానాన్ని ఎన్నికల సమయంలో పులివర్తి నాని వ్యతిరేఖించారు. బాధిత సర్పంచ్ లకు బాసటగా నిలిచారు.అధికారంలోకి వచ్చిన వెంటనే బలవంతంగా కూర్చీలను దించిన సర్పంచ్‌లను తిరిగి వారికే అప్పగిస్తామని హామీ ఇచ్చారు.ఇచ్చిన మాట ప్రకారం బలవంతపు సెలవులో ఉన్న చిన్న గొట్టిగల్లు మండలం చిట్టెచర్ల సర్పంచ్ నాగ చెంగమనాయుడు సెలవును రద్దు చేయించారు.అధికారులతో మాట్లాడి తిరిగి ఆయనను సర్పంచ్ పీఠంపై కూర్చునేలా చక్రం తిప్పారు.అందులో భాగంగా మంగళవారం తిరుపతి జిల్లా డీపీఓ రాజశేఖర్‌రెడ్డి చిట్టెచర్ల సర్పంచ్‌గా చెంగమనాయుడు కి తిరిగి బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మంగళవారం సాయంత్రం చిట్టెచర్ల పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్‌గా చెంగమనా యుడు బాధ్యతలు స్వీకరించారు.తనను ఆదరించి, అండగా నిలిచిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానికి,టీడీపీ నాయకులు,కార్యకర్తలకు చెంగమనా యుడు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యేనాని నాయకత్వంలో పంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన జీడి నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్

విశాలాంధ్ర – కార్వేటినగరం: గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వి.ఎం .థామస్ కుప్పం ఎలిఫేడ్ వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

సీఎంను కలిసిన జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నాగేశ్వర రాజు

విశాలాంధ్ర – కార్వేటిన గరం : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని మంగళవారం కుప్పంలో మండల పరిధిలోని ఆర్కే విబి పేటకు చెందిన నగలపాటి నాగేశ్వర్ రాజు సీఎంకు పుష్పగుచ్ఛం అం దించి శుభాకాంక్షలు తెలియజేశారు. వారు మాట్లాడు తూ కుప్పం ప్రజలు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి బ్రహ్మరథం పట్టారని తెలిపారు. చిత్తూరు జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సీఎం సాధిస్తారని ఆయన పేర్కొన్నారు.

మళ్లీ జన్మంటూ ఉంటే కుప్పం ముద్దుబిడ్డగానే పుడతా : ముఖ్యమంత్రి

– కుప్పానికి వరాలు కురిపించిన సీఎం

విశాలాంధ్ర -చిత్తూరు/కుప్పం : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబా బు నాయుడు తన సొంత నియోజకవర్గమైన కుప్పం అభివృద్ధికి అనేక వరాలు ప్రకటించారు. సార్వత్రిక ఎన్నికల అనంతరం తొలిసారిగా తన సొంత నియోజకవ ర్గమైన కుప్పంలో రెండు రోజుల పర్యటన భాగంగా మంగళవారం కుప్పానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నేతలు కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ముందుగా హంద్రీనీవా కాలువ పనులను ముఖ్యమంత్రి పరిశీలించి అనంతరం కుప్పం బస్టాండ్ వద్ద జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ తాను తొమ్మిది సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించాననిఅయితే వరుసగా 8సార్లు కుప్పం నుంచి తనను ఎమ్మెల్యేగా గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా పాదాభివందనం చేస్తున్నట్లు తెలిపారు. మరో జన్మంటూ ఉంటే కుప్పం ముద్దుబిడ్డగానే పుడతానని చెప్పారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కుప్పం అభివృద్ధికి అనేక వరాలు కురిపించారు. ప్రజాక్షేత్రం లోకి వెళ్లేముందు మీ ఆశీస్సుల కోసమే కుప్పం వచ్చానని వచ్చే ఐదేళ్లలో కుప్పం ప్రజల రుణం తీ తీర్చుకునేలా అభివృద్ధి పనులు పరుగులు పెట్టేలా చేస్తానన్నారు.కుప్పంను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. గతంలో ఎంతో వెనకబడి ఉన్న ఈ ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేశామన్నారు. అయితే గత ఐదేళ్లలో కుప్పంలో రాక్షసి పాలన కొనసాగిందన్నారు. కుప్పం పరిధిలోని అన్ని సహజ వనరులను సైతం వైసీపీ నేతలు దోచుకున్నారని ఆరోపించారు. రౌడీ రాజ్యం కొనసాగిందని గంజాయి విక్రయాలు కుప్పంలో ఊపొందు కొన్నాఅన్నారు . కుప్పం లో రౌడీలకు ఇవే చివరి రోజులని హెచ్చరించారు. రాష్ట్రంలో కుప్పాన్ని అభివృద్ధి పరంగా ఆదర్శంగా తీర్చి దిద్దడం జరుగుతుందన్నారు. కుప్పం అభివృద్ధి కోసం ప్రత్యేకంగా ఒక ఐఏఎస్ అధికారిని నియమి స్తున్నట్లు తెలిపారు. కుప్పం నియోజకవర్గంలోని అన్ని పంచాయతీలకు ప్రత్యేక నిధులు కేటాయించి కనీస సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు.ఔటర్ రింగ్ రోడ్డుతో పాటు లింకు రోడ్లు వేయడం పాటు పరిశుభ్రమైన పట్టణ ముగా కుప్పం ను తీర్చిదిద్దుతా నని చెప్పారు.కుప్పం మునిసిపాలిటీ ని అభివృద్ధి చేసి,కుప్పంను మోడల్ మున్సిపాలిటీగా చేస్తామన్నారు. ఎన్టీఆర్ సుజల స్రవంతి ద్వారా మళ్లీ మినరల్ వాటర్ ఇవ్వడంతోపాటు హంద్రీ-నీవా కాలువ పనులను త్వరగా పూర్తిచేసి సాగునీరు అందించే దిశగా చర్యలు చేపడతా మన్నారు .రాబోయే రోజుల్లో కుప్పంలో కరువులేకుండా అన్ని చర్యలు తీసుకుంటామని ,సాగునీరు ఇస్తే బంగారం పండించే రైతాం గం కుప్పం లో ఉన్నారని చెప్పారు.కుప్పంలో అన్నిరకాల పంటలూ పండుతాయి టమేటా కు సంబంధించి తక్కువ ఖర్చు తో ఎక్కువ నిల్వ చేసే కోల్డ్ స్టోరేజ్ ల ఏర్పాటు తో పాటు కూరగాయలు,పండ్లు,పూలు పండించే రైతాంగం తో సొసైటి ఏర్పాటు చేసి విదేశాలకు పంపేందుకు వీలైనంత తొందరలోనే కుప్పంకు విమానాశ్ర నిర్మాణాన్ని వేగవంతం చేస్తామన్నారు.కుప్పం నుంచి ఎయిర్ కార్గో ద్వారా విదేశాలకు కూరగాయలు పంపే దిశగా అవసరమైన ఏర్పాట్లు చేస్తామన్నారు.పాడి పరిశ్రమ లో భాగంగా 10 లక్షల లీటర్ల పాల సేకరణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నియోజవర్గంలోని మల్లన్నూరు రాళ్ళబుదుగురు లను మండల కేంద్రాలుగా ఏర్పాటు చేస్తామన్నారు. కుప్పం రైల్వే స్టేషన్ ఆధునికరించి రైల్వే జంక్షన్ దిశగా చర్యలు తీసుకుంటా మన్నారు. కుప్పం పరిసర ప్రాంతాలైన కర్ణాటక తమిళనాడు రాష్ట్రాలకు జాతీయ రహదారులను విస్తరిస్తామన్నారు. కుప్పన్ని ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదించడానికి కృషి చేస్తానన్నారు. ఆర్టీసీ బస్సు సర్వీసులు పెంచి కుప్పం నుంచి సుదూర ప్రాంతాలకు బ్యాటరీ బస్సుల సదుపాయం కల్పిస్తామన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించు దిశగా పలు పరిశ్రమలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పేదరిక నిర్మూలనలో కుప్పం దేశానికి ఆదర్శం కావాలనే తన లక్ష్యం అన్నారు.కుప్పం అభివృద్ధి డెవలప్మెంట్ అథారిటీ ఏర్పాటు చేసి ప్రత్యేక ఐఏఎస్ అధికారిని నియమిస్తామన్నారు.అన్ని మారుమూల గ్రామాలకు నెట్ వర్క్ సదుపాయం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి రాంప్రసాద్ రెడ్డి పలువురు ఎమ్మెల్యేలు నేతలు పాల్గొన్నారు.

సత్యవేడు అభివృద్ధి బాధ్యత నాది.. చంద్రబాబు ఆదిమూలంకు హామీ

విశాలాంధ్ర – పుత్తూరు టౌన్: నారాయణ వనం.సత్యవేడును సర్వోన్నత ముఖాభివృద్ధి చేసే బాధ్యత పూర్తిగా నాదేనని ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంకు హామీ ఇచ్చారు. చంద్రబాబు కుప్పం పర్యటన సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం పలకడానికి తమ తనయుడు కోనేటి సుమన్ కుమార్ తో కలిసి వెళ్లి కుప్పంలో పుష్పగుచ్చం అందించి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సత్యవేడులో నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి దృష్టికి ఆదిమూలం తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ఉమ్మడి ఫైనాన్స్ కమిటీ సభ్యులు కోనేటి సుమన్ కుమార్ పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల సమస్యలను పరిష్కరిస్తాం : కమిషనర్

విశాలాంధ్ర- తిరుపతి నగరం: తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ పారిశుధ్య కార్మికుల సమస్యలను అన్నిటిని చర్చించి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితిసింగ్ తెలిపారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ యూనియన్ నాయ కులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ కార్మికులు తెలుపుతున్న సమస్యలన్నీ సహేతుకంగా ఉన్నాయని, ఆయా సమస్యల పరిష్కారానికి త్వరలోనే కృషి చేస్తామన్నారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ తులసేంద్ర, వైస్ ప్రెసిడెంట్ దొర స్వామి, జనరల్ సెక్రెటరీ మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ తమ సమస్యలపై గత కొంతకాలంగా తెలియజేస్తున్న అధికారులు స్పందిం చకపోవడం విచారకరమన్నారు. ముఖ్యంగా ఈఎస్ఐ, ఈపీఎఫ్, బీమా సౌకర్యాలపై త్వరగా నిర్ణయం తీసుకోవాలన్నారు. ఆఫ్కాస్ లో చేరకము ందు పనిచేసిన 90 మంది కార్మికులకు చెల్లించిన బకాయిలు వెంటనే చెల్లించాలని, తిరుపతి బస్టాండ్ కూడలి వద్ద ఏర్పాటు చేసిన పారిశుధ్య కార్మికుల స్థూపాలను తొలగించారని, వెంటనే వాటిని ఏర్పాటు చేయాలని, గత సంవత్సరం సెప్టెంబర్ నుండి జీతాలు లేకుండా పనిచేస్తున్న కొంతమంది డ్రైవర్లను ఆఫ్కాస్ లో చేర్చి జీతాలు చెల్లించాలని, వాహనాలకు ఎఫ్సి చేయించాలని, కొన్ని వార్డుల్లో మాస్టర్ పాయింట్లు లేవని, కొన్ని మాస్టర్ పాయింట్లలో టాయిలెట్లు లేవని వెంటనే ఆ సమస్యలను పరిష్కరించాలని, ముఖ్యంగా కార్మికుల ఇళ్ల స్థలాల సమస్యలు పెండింగ్లో ఉన్నదని దాన్ని వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజనీర్ తిరుమాలిక మోహన్, మునిసి పల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామి రెడ్డి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, డిఈ విజయకుమార్ రెడ్డి, మేనేజర్ చిట్టిబాబు, వర్కర్స్‌యూనియన్‌నాయకులుప్రదీప్, ఉమాపతి, హరికృష్ణ పాల్గొన్నారు.

శ్రీసిటీని సందర్శించిన జపాన్ కాన్సుల్ జనరల్

విశాలాంధ్ర- సత్యవేడు: చెన్నైలోనిజపాన్ కాన్సుల్ జనరల్ గా ఇటీవల నూతన బాధ్యతలు చేపట్టిన తకాహషి మునియో మంగళవారం శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఆయనకు సాదర స్వాగతం పలికారు. శ్రీసిటీలో పెట్టుబడుల అవకాశాలు,వ్యాపారప్రయోజనాల గురించి ఈ సందర్భంగా రవీంద్ర సన్నారెడ్డి ఆయనకు వివరించారు. దేశంలో రెండవ అతిపెద్దజపనీస్ ఇండస్ట్రి యల్ టౌన్‌షిప్‌శ్రీసిటీగా పేర్కొన్న ఆయన, ఆటోమొబైల్, ఇంజినీరింగ్, లాజిస్టిక్ వంటి వివిధ రంగాలలోఖ్యాతి గడించిన 30 పైగా జపనీస్ పరిశ్రమలు ఇక్కడ కొలువుతీరాయని అన్నారు.ఈ పరిశ్రమలన్నింటిలో కలిపి రూ.16, 000 కోట్ల పెట్టుబడులు,సుమారు 20 వేలమందికి ఉపాధి అవకాశాలువచ్చాయనిచెప్పారు.జపాన్ దేశపరిశ్రమల కోసం ప్రత్యేకంగా ఒకఎన్క్లేవ్‌అభివృద్ధి చేశామన్నారు.కాన్సుల్ జనరల్సందర్శనశ్రీసిటీకి చాలాము ఖ్యమైనదన్నఆయన,దీని ఫలితంగా మరిన్ని జపాన్ కంపెనీలు ఇక్కడకుతరలి వస్తాయన్నఆశాభావం వ్యక్తం చేశారు. శ్రీసిటీలోని మౌళిక వసతులపట్ల సంతృప్తి వ్యక్తం చేసిన కాన్సుల్ జనరల్, వ్యాపార నిర్వహణకుఅత్యంత అనువైన పారిశ్రామికవాడలలో శ్రీసిటీ ఒకటనిప్రశంసించారు. ప్రత్యేకించి ఇక్కడ జపాన్ పరిశ్రమలకు అనువైన సదుపా యాలు ఉన్నాయని,మరిన్ని జపనీస్ పరిశ్రమలు శ్రీసిటీకి రావడానికితప్పకఆసక్తి చూపుతా యనిఅన్నారు.పర్యటనలో భాగంగా,శ్రీసిటీ పరిసరాలతో పాటు ప్రముఖ జపనీస్ పరిశ్రమలు ఇసుజు,డైకిన్ ఇండియాను కాన్సుల్‌జనరల్ సందర్శించారు.ఇసుజు పరిశ్రమ ఆవరణలో శ్రీసిటీ జపనీస్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ సభ్యులతోఆయన సమావేశమై చర్చించారు.

భక్తులకు సౌకర్యవంతమైన వసతి కల్పించాలి

– టీటీడీ ఈవో శ్యామలరావు

విశాలాంధ్ర - తిరుమల : తిరుమల శ్రీవారి దర్శనార్థం విచ్చేసే భక్తులకు మరింత సౌకర్యవంతంగాను , పారదర్శకంగాను వసతి కల్పించాలని టీటీడీ ఈవో జె. శ్యామలరావు అధికారులను ఆదేశించారు. టీటీడీ ఈవో మంగళవారం సాయంత్రం గోకులం విశ్రాంతి భవనంలోని సమావేశ మందిరంలో జేఈవోలు గౌతమి, వీరబ్రహ్మం, రిసెప్షన్, ఐటీ విభాగం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వసతి విభాగం అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తిరుమలలో ఎన్ని గదులు అందుబాటులో ఉన్నాయి, ఎంత మంది యాత్రికులకు వసతి కల్పించవచ్చు అనే అంశాలపై ఈవోకు వివరించారు. సీడీ రీఫండ్, దళారులను గుర్తించడంతో పాటు వారిని నియంత్రించే మార్గాలు, తిరుపతిలో అందుబాటులో ఉన్న వసతి, కొత్తగా నిర్మాణంలో ఉన్న పిఏసిలు, ఇతర సంబంధిత అంశాలపై ఈవో సమీక్షించారు.అనంతరం పదే పదే వసతి పొందుతున్న వారి వివరాలు, గదులు సక్రమంగా ఖాళీ చేయకపోవడం, ఇతర సమస్యలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారు లను ఆయన ఆదేశించారు.ఈ సమావేశంలో వసతి విభాగం డిప్యూటీ ఈవోలు హరీంద్రనాథ్, భాస్కర్, ట్రాన్స్‌పోర్ట్ జనరల్ మేనేజర్ శేషారెడ్డి, ఐటీ జీఎం సందీప్ రెడ్డి, ఓఎస్డి సత్రే నాయక్, కంప్యూటర్స్ ఏఈఓ వెంకటేశ్వర్లు నాయుడు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ముక్కంటి భక్తులను పట్టించుకోండి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. భక్తుల వలన ఆలయానికి ఏడాదికి రూ.130 కోట్లకు పైగా ఆదాయం వస్తున్నా ఏ మాత్రం వసతులు కల్పించడం లేదు. భద్రత గురించి జాగ్రత్తలు తీసుకోవడం లేదు. ఈవో కార్యాలయానికి పక్కనే ఉన్న నాలుగో నెంబరు గేటు వద్ద భక్తులు ఎన్నో అవస్థలు పడుతున్నారు. స్వామి అమ్మవార్ల దర్శనం కోసం వెళుతున్నప్పుడు... దర్శనం చేసుకుని తిరిగి వెళ్లే సందర్భంగా భక్తులు భయాందోళనకు గురవుతున్నారు. ఎస్పీఎఫ్ సిబ్బంది.. హోం గార్డులు... ప్రైవేటు సెక్యూరిటీ సిబ్బంది ఉన్నా ఏ మాత్రం జాగ్రత్తలు తీసుకోవడం లేదు. ప్రముఖుల పేరుతో కార్లు, ద్విచక్ర వాహనాలు ఈవో కార్యాలయం వద్దకు వస్తున్నాయి. వాటిని సిబ్బంది నివారించలేకపోతున్నారు. దీంతో భక్తులు అవస్థలు పడుతున్నారు. ప్రమాదాలకు గురవుతున్నారు. అంతేగాకుండా రోడ్డుకు మధ్యలో పూల కుండీలు ఉండడంతో మరిన్ని ఇబ్బందులు తప్పడం లేదు. ప్రముఖులు వచ్చిన సందర్భంగా పోలీసులు నానా హడావుడి చేసి దుకాణాల వారిని హద్దుల్లో ఉంచడం సంతోషమే. అదే విధంగా సన్నిధి వీధి, ప్రధాన నాలుగు వీధుల్లో కూడా పోలీసులు దృష్టి సారించి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చేయాల్సిన బాధ్యత ఉంది. ఆలయంలో అవసరానికి మించి భద్రతా సిబ్బంది ఉన్నారు. వారు సక్రమంగా విధులు నిర్వహిస్తే భక్తులకు ఎటువంటి ఇబ్బందులుండవు. ప్రధాన వీధుల్లో గంటల తరబడి వాహనాలు నిలిచి పోతున్నాయి. సన్నిధి వీధిలో ప్రతిరోజూ వాహనాల రాకపోకలకు ఇబ్బంది ఏర్పడతూ ఉంది. పోలీస్ అధికారులు దీనిపై కూడా దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

ఉదయ భాస్కర్‌కు డాక్టరేట్

విశాలాంధ్ర - తిరుపతి: ఎస్వీయూ ఆర్ట్స్ కళాశాల పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ విభాగం పరిశోధక విద్యార్థి జె. ఉదయ భాస్కర్‌కు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు వర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి దామ్లా నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ విభాగం విభాగం ఆచార్యులు డాక్టర్ బి ప్రేమలత మార్గదర్శకత్వంలో "మ్యూజిక్ యాజ్ ఏ క్యాటలిస్ట్ ఇన్ ఎన్రిచింగ్ సెల్ఫ్ గ్రూప్ ఆఫ్ పీపుల్" అను అంశంపై పరిశోధన గ్రంథాన్ని వర్సిటీకి సమర్పించినట్లు వివరించారు. ఉదయ భాస్కర్ కి డాక్టరేట్ డిగ్రీ అవార్డు రావడం పట్ల పలువురు ఆచార్యులు, పరిశోధకులు మరియు బంధుమిత్రులు శుభాకాంక్షలు తెలిపారు.

అక్షరాభ్యాసానికి విద్యాసామగ్రి వితరణ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో బుధవారం నిర్వహించనున్న సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమానికి శ్రీకాళహస్తి పట్టణంలోని వెంకటముని పెట్రోలు బంకు నిర్వాహకులు మహేష్ మంగళవారం విద్యాసామగ్రి వితరణగా ఇచ్చారు. ఇందులో భాగంగా ఆయన పలకలు, నోటు పుస్తకాలు, పెన్నులు అందించారు. ఆలయ కార్యనిర్వహణా ధికారి ఎస్వీ నాగేశ్వరరావు ఈ విద్యాసామగ్రి స్వీకరించారు. దాతకు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

శ్రీ భక్త ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్న మేయర్

విశాలాంధ్ర - చంద్రగిరి : శ్రీనివాస మంగాపురం శ్రీవారి మెట్టు సమీపంలో ఉన్న శ్రీ భక్తాంజనేయ స్వామి వారిని తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష మంగళవారం ఉదయం దర్శించుకున్నారు. అర్చకులు ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

డిగ్రీ కళాశాల అధ్యాపకునికి సన్మానం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలోని ఎస్వీయే ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో అధ్యాపకునిగా పని చేస్తున్న ఎ.రవిప్రసాద్ ను మంగళవారం సహ అధ్యాపకులు సన్మానించారు. రవిప్రసాద్ రాసిన 'ప్రోగ్రామింగ్ ఇన్ సి విత్ ల్యాబ్ ఎక్సర్ సైజ్ అనే పుస్తకాన్ని బీసీఏ మొదటి సెమిస్టర్లో పాఠ్యాంశంగా ప్రవేశ పెట్టారు. ఈ నేపథ్యంలో రవిప్రసాద్ ను సహ అధ్యాపకులు సన్మానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీలత, వైస్ ప్రిన్సిపాల్ నరసింహవర్మ, అధ్యాపకులు బాపనయ్య, మునయ్య, సతీష్ కుమార్, సత్యనారాయణరెడ్డి, రాజేంద్రుడు, జేకేసీ ఎఫ్పీఎం గిరిజమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరిలో శాస్త్రీయ దృక్పథం పెరగాలి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: సమాజంలో అనాదిగా వేళ్లూనుకు పోతున్న మూఢనమ్మకాలను కూకటి వేళ్లతో సహా పెకలించాలంటే ప్రతి ఒక్కరిలో శాస్త్రీయ దృక్పథం పెరగాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జి.బాలసుబ్రమణ్యం పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి పట్టణంలోని పుచ్చలపల్లి సుందరయ్య భవన్ లో మంగళవారం సీపీఎం శాఖా కార్యదర్శుల నాలుగు రోజుల రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా హాజరైన బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్, బీజేపీ లాంటి కొన్ని రాజకీయ పార్టీలు తమ స్వార్థ రాజకీయాల కోసం భౌతిక వాదానికి బదులు భావ వాదాన్ని ప్రజల్లో ప్రేరేపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తద్వారా ప్రజల్లో మూఢనమ్మకాలతో పాటు మత, భావ విద్వేషాలను రెచ్చగొట్టి శాశ్వత అధికారం కోసం కుట్రలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. పరిస్థితులు ఇలాగే కొనసాగితే భావి భారత భవిష్యత్తుకు ముప్పు వాటిల్లే ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల్లో నెలకొన్న మూఢనమ్మకాలనూ, సామాజిక రుగ్మతలను తరిమికొట్టాలంటే ప్రతి ఒక్కరూ అసలైన భౌతిక వాదిగా మారాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య, పట్టణ కార్యదర్శి గంధం మణి, పెనగడం గురవయ్య, కుమార్, నాగరాజు, వెంకటేష్, మనోహర్, రాజా, వెలివేంద్రం, కుప్పమ్మ తదితరులు పాల్గొన్నారు.

శ్రీసిటీ సబ్ డివిజన్ పోలీసు అధికారులతో ఎస్పీ ఆత్మీయ సమావేశం

కష్టపడి పని చేసే వారికి పనిచేసే పోలీసు వ్యవస్థలో ఎప్పటికీ సముచిత స్థానం ఉంటుంది

ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వర్తించిన పోలీస్ అధికారులను అభినందిస్తూ, ప్రశంసా పత్రాల అందజేత

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: పుత్తూరు ఉదయం మంగళవారం నాడు పుత్తూరు జిడిఆర్ కళ్యాణ మండపం నందు పుత్తూరు, శ్రీసిటీ సబ్ డివిజన్ పోలీస్ అధికారులు, సిబ్బందితో జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఐపీఎస్. ఆత్మీయ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పుత్తూరు, శ్రీసిటీ సబ్ డివిజన్ పోలీసులు ఆత్మస్థైర్యంతో ముందుకు నిలబడి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుని కౌంటింగ్ రోజున గాని మరియు కౌంటింగ్ అనంతరం గానీ ఎలాంటి ఘటనలు జరగకుండా బాగా కష్టపడి పని పనిచేశారన్నారు. నేను చెప్పిన సూచనలు పాటించి అన్ని గ్రామాల్లో పర్యటించి ఎలాంటి సమస్యలు లేకుండా విజయవంతంగా విధులు నిర్వహించారు పోలీసులు అందరూ ఆత్మ విమర్శ చేసుకుని స్వీయ క్రమశిక్షణ కలిగి రానున్న రోజులలో ఉద్యోగం బాగా చేసి మంచి పేరు తెచ్చుకుంటానని ఆశిస్తున్నాను. దేశంలోనే ఆంధ్రప్రదేశ్ పోలీసులకు గొప్పగా పేరు ఉంది ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి. కష్టపడి పని చేసే సిబ్బందికి తప్పనిసరిగా గుర్తింపు అవసరం తన దృష్టిలో క్రింద స్థాయి నుండి అధికారులు వరకు అందరూ సమానమే ఎవరు చిత్తశుద్ధితో బాగా పని చేస్తారో వారిని బాగా గౌరవిస్తానన్నారు ప్రజల కు సమస్య ఏదైనా వచ్చినప్పుడు మనం మాట్లాడే తీరు, మనం సమాధానం చెప్పే విధానం బాగుండాలి.సమస్య చిన్నదైనా పెద్దదైనా, జరిగిన తర్వాత దానికి పరిష్కారాన్ని ఏ విధంగా పని చేయాలనేది తెలుసుకోవాలి చిన్న సమస్యలు ఏదైనా జరిగినప్పుడు దానికి సరిగా స్పందించకపోతే అవే పెద్ద సమస్యగా మారుతాయి ఏ సమస్య అయినా వెంటనే దానికి పరిష్కార మార్గాన్ని సూచించాలి. హోంగార్డు నుంచి అధికారుల వరకు కూడా కౌంటింగ్ రోజున మరియు కౌంటింగ్ అనంతరం పుత్తూరు సబ్ డివిజన్ శ్రీసిటీ సబ్ డివిజన్ పరిధిల లో ఎలాంటి ఘటనలు జరగకుండా బాగా ఉద్యోగం చేశారని, పేరుపేరునా అందరికీ ఎస్పీఅభినందనలు.తెలియజేశారు.జిల్లాలోని పోలీసులకు అందరికీ కూడా గుడ్ సర్వీస్ ఎంట్రీ అనే రివార్డులను ఎస్పీ ఇచ్చినారు. అలాగే ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.అనంతరం జిల్లా ఎస్పీ అదనపు ఎస్పీలతో కలిసి పోలీస్ సిబ్బందికి స్వయంగా మధ్యాహ్నం భోజనాన్ని వడ్డించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకటరావు పరిపాలన, బి విమల కుమారి అదనపు ఎస్పీ క్రైమ్స్, డీఎస్పీలు వెంకటాద్రి ఎస్‌బి పుత్తూరు శ్రీనివాసరావు డిఎస్పి, సైదేశ్వరరావ్ సిటీ డిఎస్పీ సిఐలు, ఎస్సైలు మరియు పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

విదేశీ విద్యకు అంబేద్కర్ ఓవర్సీస్ నిధిగా

మార్చడంపై హర్షం

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని మాల మహానాడు కార్యాలయంలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి ఎన్ ఆర్ అశోక్ మంగళవారం రోజున మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విదేశీ విద్యకు ఉన్న డాక్టర్ అంబేద్కర్ పేరును గత వైయస్సార్ పార్టీ ప్రభుత్వం తొలగించడం చాలా బాధాకరమన్నారు కానీ ఎన్డీఏ కూటమి పార్టీలు అధికారంలోకి వచ్చిన వెంటనే కొత్త జీవో తీసుకొచ్చి మరల విదేశీ విద్యకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓవర్సీస్ నిధిగా నామకరణం చేయడం చాలా సంతోషకరమన్నారు దళిత సంఘాలంతా దీనిపై హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు అదేవిధంగా గతంలో ఎస్సీ ఎస్టీలకు ఇస్తున్న 27 పథకాలను మరల పునర్దించాలని కోరుతున్నామన్నారు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఏర్పాటు చేసి 100% ఖర్చు చేయాలని తద్వారా ఎస్సీ ఎస్టీలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలని కోరుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు నాగరాజా భాస్కర్ పరమేష్ ఈశ్వర్ రెడ్డప్ప సింగరగుంట మంజు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ వెంకన్న ఆలయంలో

ధ్వజస్తంభంకు ప్రత్యేక పూజలు

- పూజలో పాల్గొన్న చెవిరెడ్డి దంపతులు

విశాలాంధ్ర తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం తుమ్మల గుంట గ్రామంలో వెలసిన శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ధ్వజస్తంభంకు పూజలు నిర్వహించారు. మంగళవారం సంకటహర చతుర్థిని పురస్కరించుకుని ప్రత్యేక పూజాదికాలు చేశారు. ముందుగా ఆలయం వద్ద యాగశాలలో కైంకర్యాలు చేసిన అర్చకులు ఆ తర్వాత ధ్వజ స్తంభంకు పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చెవిరెడ్డి లక్ష్మి దంపతులు పాల్గొన్నారు.

పద్మావతి స్కూల్ నందు అసాంఘిక కార్యక్రమాలు

పట్టించుకోని ప్రభుత్వ అధికారులు

విశాలాంధ్ర - తిరుపతి: పద్మావతి పురం నందు ఉన్న ప్రభుత్వ పాఠశాలలో బయట వ్యక్తులు అసాంఘిక కార్యకలాపాలు సాగిస్తున్న అక్కడ ఉన్నటువంటి హెడ్ మాస్టార్ ,కానీ ప్రభుత్వ అధికారులు ఏ మాత్రం పట్టించుకోకుండా ఉన్నారని (ఏఐఎస్ఎఫ్) నాయకులకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి చలపతి మాట్లాడుతూ పాఠశాల 5 గంటలకు మూసివేసిన తరువాత బయట వ్యక్తులు క్రికెట్ ఆడుకోవడానికి వచ్చి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్న స్కూల్ గ్రౌండ్లో బయట వ్యక్తులు క్రికెట్ ఆడటం అక్కడే మద్యం సేవించి బీరు సీసాలు పగలకొట్టి వేయడంతో విద్యార్థులు గేమ్స్ ఆడుకోవడానికి చాలా ఇబ్బందిగా ఉందని ఆయన అన్నారు. స్కూల్లో ఉన్నటువంటి మరుగుదొడ్ల పైపులను కూడా విరిచేసి విద్యార్థులకు ఇబ్బంది అయ్యేవిధంగా ప్రవర్తించడం జరిగింది.అదేవిధంగా స్కూల్ పక్కన ఉన్నటువంటి డంపింగ్ యార్డ్ కూడా తీసివేయాలని దానివలన విద్యార్థులు అనారోగ్యానికి గురి అయ్యి ఇబ్బంది పడుతున్నారని అన్నారు.బయట వ్యక్తులతో హెడ్మాస్టర్ కుమ్మక్కయి బయట వ్యక్తులను లోపలకు అనుమతించడం జరుగుతుంది. కాబట్టి ఉన్నతాధికారులు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని బయట వ్యక్తులను స్కూల్ లోపలకు అనుమతించకుండా, స్కూల్ సమయం ముగిసిన తర్వాత గేటుకు తాళాలు వేసి మూసివేయాలని బయట వ్యక్తులను లోనికి అనుమతించకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నవీన్ కుమార్ ప్రవీణ్ నగర అధ్యక్షులు హరికృష్ణ, ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

నేడు పెద్ద ఉప్పరపల్లి లో వేలం పాటలు

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం లోని పెద్ద ఉప్పర పల్లి గ్రామ పంచాయతీ కి చెందిన వారపు సంత ,ప్రయివేటు బస్ స్టాండ్ సంబంధించిన 2024 .25 సం.నకు గాను బహిరంగ వేలం ను స్థానిక పంచాయతీ కార్యాలయం లోసర్పంచ్ అధ్యక్షత ను మండల అభివృద్ధి అధికారి,ఈ. ఓ.పి.ఆర్.డి.సమక్షంలో జిల్లా ఆదేశాల మేరకు 26..06..24 వ తేదీన 11.గం.ల కు వేలం పాటలునిర్వహిస్తారని పంచాయతీ కార్యదర్శి మసూద బేగం తెలిపారు.ఈ వేలం పాటలో పాల్గొను వారుముందస్తుగా కార్యదర్శి సంప్రదించాలని కోరారు.

కొన్ని రూట్‌లకు ఆర్టీసీ బస్సులు పునరుద్ధరించాలి

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు: జిల్లాలోని కొన్ని రూట్ లకు బస్సులను తిరువన్నమలై, చిత్తూరు నుండి కొత్త వెంకటాపురం రాత్రి 10 గంటల బస్సులను పునరుద్ధరణ చేయాలని అలాగే కార్మికుల సమస్యలను పరిష్కరించాలని చిత్తూరు టిడిపి పార్లమెంట్ టి ఎన్ టి యు సి అధ్యక్షుడు మాధవ నాయుడు, పార్లమెంట్ అధికార ప్రతినిధి జీవరత్నం ఆధ్వర్యంలో మంగళవారం 2 డిపో మేనేజర్ రూప శ్రీ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీలో పనిచేసే కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కార్మికుల అపరిమిత వైద్య సౌకర్యం ని తిరిగి పునరుద్ధరణ చేయాలని 2 డిపో మేనేజర్ ని కోరారు. డిపో సెక్రటరీ జీవానందం, శేషాద్రి, రాజు, టిడిపి పార్టీ నాయకులు శ్రీకృష్ణంరాజు, ధనుంజయులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో తండ్రి కుమారులకు గాయాలు

విశాలాంధ్ర - దొరవారి సత్రం : దొరవారిసత్రం మండల పరిధిలోని కుప్పారెడ్డిపాలెం గ్రామ సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు చోటు చేసుకున్నాయి. స్థానికులు వివరాలు మేరకు వాకాడు గ్రామానికి చెందిన పుచ్చలపల్లి కిరణ్ కుమారుడు సందీప్ లు అత్తగారి ఊరైన ఉగ్గు మూడికి వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో కుప్పారెడ్డిపాలెం సమీపంలో సూళ్లూరుపేట నుండి నాయుడుపేట వైపు వెళుతున్న కారు అదుపుతప్పి ఢీకొంది. ఈ ప్రమాదంలో తండ్రి కిరణకు, కుమారుడు సదీప్ కు తీవ్ర గాయాలు తగిలాయి.వీరిని చికిత్స నిమిత్తం 108 లో నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడనుండి మెరుగైన వైద్యం కొరకు స్థానికులు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైతుల నిరసన విరమణ

విశాలాంధ్ర-చిల్లకూరు: తిక్కవరం గ్రామపంచాయతీ, ఉడతా వారిపార్లపల్లి గ్రామంలో, సాగరమాల రహదారినిర్మాణంకోసం చిన్న, సన్నకారు, పేద దళిత రైతులు గత కొద్దిరోజులుగా, రహదారి పై టెంట్ వేసుకుని తమకు నష్టపరిహారం ప్రభుత్వం మంజూరుకు చర్యలుతీసుకోవాలని ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే. మంగళవారం తాహాశీల్దారు శ్రీనివాసులు , ఆర్ ఐ రమ్య స్వాతి, విఆర్ వో తదితరులు రైతుల దీక్ష శిబిరానికి చేరుకొని రైతులకు నష్టపరిహారం అందచేస్తామని హామీ ఇచ్చారు. రైతులు హర్షంవ్యక్తంచేశారు. దీక్ష శిబిరం తీసివేయాలని తాహాశీల్దారు సూచించారు. రైతులు తహశీల్దార్ సూచన పాటిస్తామన్నారు.

నాయుడుపేటలో తాగునీటి కలుషితం

పట్టించుకోని మున్సిపల్ అధికారులు

గ్యాస్ పైప్ లైన్లు గుంటల కారణంగా ప్రతి వీధిలో తాగునీటి కలుషితం

లోతువానిగుంటలో రెండు నెలలుగా తాగునీటి కొళాయిల్లో డ్రైనేజీ నీరు

ప్రజా వ్యతిరేకత రావడంతో గ్యాస్‌పైప్‌లైన్ నిర్వాహకులతో కమిషనర్ సమావేశం

విశాలాంధ్ర - నాయుడుపేట : నాయుడుపేట పట్టణప్రజలకు స్వచ్ఛమైన తాగు నీటిని అందించి,ప్రజారోగ్యాన్ని కాపాడాల్సిన మున్సిపల్ అధికారులు,పాలకులు ప్రజలగోడు పట్టించుకోవటంలేదని పట్టణప్రజలు అంటున్నారు.ఆదాయ వనరుల వైపు మొగ్గుచూపుతూ,స్వచ్ఛమైన తాగునీటి సరఫరాను పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.నాయుడుపేట మున్సిపాలిటీలోని ప్రతివార్డులో అనేక ప్రాంతాల్లో కలుషిత తాగునీరు సరఫరా అవుతున్నా పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.కలుషిత నీరు తాగిన పట్టణ ప్రజలు అంటువ్యాధుల బారినపడి,ఆసుపత్రుల పాలవుతున్నా పాలకవర్గానికి,మున్సిపల్ అధికారులకు కనువిప్పు కలగకపోవడం ప్రజలు దురదృష్టంగా భావిస్తున్నారు.మున్సిపల్ పాలకులు, అధికారులు బిల్డింగ్ ప్లాన్ అప్రూవల్ మంజూరులో చేతివాటం ప్రదర్శించడం తోపాటు,రియల్టర్ల నుండి ముడుపులు అందుకోవడం పరిపాటిగా మారిందన్న విమర్శలు ఉన్నాయి.రియల్టర్లు వేస్తున్న వెంచర్లలో 10 శాతం భూమిని మున్సిపాలిటీకి అప్పగించాల్సి ఉంది. నాయుడుపేట మున్సిపాలిటీలో వెలస్తున్న వెంచర్లలో 10 శాతం భూమిని మున్సిపాలిటీకి అప్పగించిన దాఖలాలు కనిపించడంలేదు.మున్సిపల్ అధికారులు,పాలకులు రియల్టర్లతో చేతులు కలిపి మున్సిపల్ ఆదాయానికి గండికొడుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ప్రజల ప్రధాన అవసరాల్లో తాగునీటి సరఫరాకు ప్రాధాన్యత ఇవ్వలేని మున్సిపల్ అధికారులు,పాలకులు ఇంటి పన్ను,కొళాయి పన్నులు మాత్రం ముక్కుపిండి వసూలు చేస్తున్నారని పట్టణప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇకనైనా పట్టణంలో తాగునీటి కలుస్తాన్ని అరికట్టి,స్వచ్ఛమైన తాగునీరు అందించాలని కోరుతున్నారు. ఏ గ్యాస్ పైప్ లైన్ నిర్వాహకులతో కమిషనర్ ప్రత్యేక సమావేశం.ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ జనార్దన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు వెంకటకృష్ణారెడ్డి,ఎస్కే.రఫీ,మున్సిపల్ అధికారులతో కలిసి నాయుడుపేట పట్టణంలో గ్యాస్ పైప్‌లైన్ ఏర్పాటు చేస్తున్న నిర్వాహకులతో,మంగళవారం మున్సిపల్ సమావేశభవనము నందు ప్రత్యేకంగా సమావేశం అయ్యారు.ఈసమావేశంలో ఆయన పైప్ లైన్ ఏర్పాట్ల కోసం రోడ్డు పక్కన ఉన్న గుంటలను కాంక్రీట్ తో నింపాలని గ్యాస్ పైప్ లైన్ నిర్వాహకులను కోరారు.మున్సిపల్ అధికారుల సమక్షంలో నెలరోజుల వ్యవధితో,పనులన్నీ నాణ్యతతో చేయాలని ఆదేశించారు.గ్యాస్ పైప్ లైన్ ఏర్పాట్లు చేసే క్రమంలో మంచినీటిని సరఫరా చేసే పైప్ లైన్లు దెబ్బతిని ఉంటే,యుద్ధ ప్రాతిపదికన వాటిని గుర్తించి మరమ్మత్తులు చేయాలని నీటి సరఫరా విభాగాన్ని ఆదేశించారు. ప్రజారోగ్యం విషయంలో ఎటువంటి అలసత్వాన్ని ప్రదర్శించిన కఠిన చర్యలు తప్పవని గ్యాస్ పైప్ లైన్ నిర్వాహకులను,మున్సిపల్ సిబ్బందిని హెచ్చరించారు. గతంలో పలుమార్లు గ్యాస్ పైప్ లైన్ నిర్వాహకులతో, ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి వారిని హెచ్చరించిన ఫలితం మాత్రం శూన్యం.ప్రస్తుతం కమిషనర్ ఆదేశాలతో నాయుడుపేట పట్టణప్రజల కష్టాలు ఎంత మేరకు తీరుతాయో,వేచి చూడాల్సిందే అని ప్రజలు అంటున్నారు.

మంగళం పంచాయతీ, బి.టి.ఆర్ పురంలో వైభవంగా చిన్న గంగమ్మ జాతర

పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం, మంగళం పంచాయతీ, బి.టి.ఆర్ పురం, చిన్న గంగమ్మ జాతరను గ్రామ ప్రజలు మంగళవారం వేడుకగా నిర్వహించారు. జాతర సందర్భంగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి పట్టు వస్త్రాలతో ఊరేగింపుగా చిన్న గంగమ్మ ఆలయానికి చేరుకున్నారు. టిడిపి, జనసేన, బిజెపి నాయకులు సుధా రెడ్డి కి ఘనంగా స్వాగతం పలికారు. మహిళలు హారతులతో, యువత టపాకాయలు కలుస్తూ స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో పట్టు వస్త్రాలు సమర్పించి అమ్మవారిని దర్శించుకున్నారు. జాతర సందర్భంగా తరలివచ్చిన ప్రజలకు అభివాదం చేస్తూ ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి, జనసేన, టిడిపి మండల నాయకులు, కార్యకర్తలు అభిమానులు మహిళలు పాల్గొన్నారు.

మల్లేపల్లి అటవీ ప్రాంతంలో 15ఎర్రచందనం దుంగలు స్వాధీనం

ఆరుగురు స్మగ్లర్లు అరెస్టు : 2కార్లు, 2ద్విచక్రవాహనాలు సీజ్

విశాలాంధ్ర - తిరుపతి: కడప జిల్లా మల్లేపల్లి అటవీ ప్రాంతంలో 15ఎర్రచందనం దుంగలతో పాటు రెండు కార్లు, రెండు ద్వి చక్రవాహనాలను టాస్క్ ఫోర్సు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించి ఆరుగురు స్మగ్లర్లను అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్సు ఇన్చార్జి, తిరుపతి అర్బన్ ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఐపీఎస్ ఆదేశాలతో టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ.శ్రీనివాస్ అధ్వర్యంలో డీఎస్పీ చెంచుబాబు సూచనల మేరకు ఆర్ఎస్ఐ మురళీధర్ రెడ్డి టీమ్ మంగళవారం కడప జిల్లా మల్లేపల్లి అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టింది. వీరు సమీపంలోని ఆటో నగర్ చేరుకునే సరికి అక్కడ కొందరు వ్యక్తులు రెండు కార్లలో ఎర్రచందనం దుంగలను లోడ్ చేస్తూ కనిపించారు. దీంతో వీరిని చుట్టుముట్టగా కొందరు పారిపోయారు. అయితే ఆరుగురు స్మగ్లర్లను పట్టుకోగలిగారు. వీరిని కడప టవునుకు చెందిన యాతగిరి హరి (42), కొప్పిలి సుధాకర్ రెడ్డి (29) తమళనాడు తిరువన్నామలై జిల్లాకు చెందిన ప్రభు(30), రమేష్ (31), రవి (34), అయ్యప్పన్ మునియన్ (29)లుగా గుర్తించి అరెస్టు చేశారు. వీరి నుంచి రెండు కార్లు, రెండు ద్విచక్రవాహనాలతో పాటు, 15ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నారు. మరో ఐదుగురు వ్యక్తుల కోసం గాలింపులు చేపట్టారు. అరెస్టు చేసిన వారిని తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశారు. ఈ కేసును సీఐ సురేష్ కుమార్ దర్యాప్తు చేస్తున్నారు.

పరిశుభ్రతను పాటించండి

విశాలాంధ్ర - పాలసముద్రం: పరిశుభ్రతను పాటిస్తేనే డయేరియాను నియంత్రించవచ్చునని ఎంపీడీవో రామనాథరెడ్డి అన్నారు ఆయన మాట్లాడుతూ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కాచిన వేడి నీళ్ల త్రాగాలని భోజనానికి ముందు ప్రతి ఒక్కరూ చేతులు శుభ్రంగా కడుక్కొని భోంచేయాలన్నారు అదేవిధంగా చిన్నపిల్లలు బయట ఆహార పదార్థాలు తినకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఇలాంటి పద్ధతులు పాటిస్తేనే ప్రజల ఆరోగ్యం బాగుంటుందని ఆయన అన్నారు.

గంజాయి, ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు

యు.ఐ కేసులు, అరెస్టు పెండింగ్ లేకుండా కష్టపడి పనిచేయాలి: జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర - తిరుపతి: మంగళవారం నాడు స్థానిక పోలీసు అతిథిగృహం సమావేశ హాల్ నందు జిల్లా సబ్ అధికారులతో జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు నెలవారి నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. వారి పనితీరును సమీక్షించి, అందరూ మెరుగుపరుచుకోవాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. విధి నిర్వహ ణలో అలసత్వం వహించినా, ఏదైనా అవకతవకలకు పాల్పడినా శాఖపరమైన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ అధికారులను హెచ్చరించారు.ప్రతిరోజు అధికారులు క్షేత్రస్థాయిలో ఎన్ఫోర్స్మెంట్ విధులు పెంచాలి అదే సమయంలో ముందస్తు సమాచార వ్యవస్థను పట్టిష్టపరచుకోవాలని ఆదేశించారు.గంజాయి, ఇసుక, గ్రావెల్ వంటి అక్రమ రవాణా పై నిరంతర నిఘా ఏర్పాటు చేసుకుని, ఉక్కు పాదం మోపి ఎక్కడికక్కడ కట్టడి చేయాలని ఆదేశాలు ఇచ్చారు.రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ఆదేశాలు మేరకు మత్తు పదార్థాల రహిత ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యసాధన కోసం మనమందరం కష్టపడి పనిచేయాల్సిన బాధ్యత మనపై ఉన్నదని జిల్లా ఎస్పీ పునరుద్ఘాటించారు.ప్రతి అధికారి క్షేత్రస్థాయిలో గ్రామ సందర్శన చేయాలి. గ్రామస్తులతో మాట్లాడాలి. అప్పుడే మనకు స్థానిక సమస్యలపై అవగాహన వస్తుంది. అలాగే ముందస్తు సమాచారం అందుతుందని, ఈ బాధ్యత అందరి ఎస్హెచ్ఓ లపై ఉందన్నారు.యు ఐ కేసులను సత్వరమే దర్యాప్తు చేసి ఖచ్చితమైన ఆధారాలతో ఛార్జ్ షీటును దాఖలు చేయాలి. అరెస్టు పెండింగ్ లేకుండా కష్టపడి పని చేయాలని అన్నారు.కోర్టులో నేరం నిరూపణ చేసి నేరస్తులకు శిక్షలు పడినప్పుడే మన ఉద్యోగం సార్థకం అవుతుంది. పదేపదే గంజాయి కేసులలో ఉన్న ముద్దాయిలపై ప్రయోగించి కట్టడి చేయాలన్నారు. మిథనాల్, మొలాసిస్ రవాణాపై ప్రత్యేక నిగా ఉంచాలి వాటిని చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో ఉపయోగించని య్యకుండా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రతి ఒక్కరూ చట్ట ప్రకారం తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించి పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నానన్నారు.ఈ సమావేశంలో సెబ్ అదనపు ఎస్పి రాజేంద్ర, జిల్లాలోని సెబ్ అధికారులు పాల్గొన్నారు.

పూతలపట్టు ఎమ్మెల్యే
డాక్టర్ మురళి మోహన్ సన్మానం

విశాలాంధ్ర- తిరుపతి: విజయవాడలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ మురళి మోహన్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మీడియా అకాడమి అధ్యక్షులు కె.శ్రీనివాస్ రెడ్డి, జాతీయ కార్యదర్శి సోమసుందర్, జాతీయ కార్యవర్గ సభ్యులు ఆలపాటి సురేష్, నల్లి ధర్మారావు , డాక్టర్ ప్రసాద్ , రాష్ట్ర అధ్యక్షులు ఐ.వి.సుబ్బరావు, ప్రధాన కార్యదర్శి చందు జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రులకు కాశీవిశ్వనాథుని తీర్థప్రసాదాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాష్ట్ర మంత్రులు కొల్లు రవీంద్ర, సవితమ్మకు మంగళవారం విజయవాడలో రాష్ట్ర గాండ్ల, తెలికుల సాధికార సమితి సభ్యుడు కన్నావరం హరిబాబు కాశీవిశ్వనాథస్వామి తీర్థ ప్రసాదాలు అందజేశారు. మంత్రులుగా బాధ్యతలు స్వీకరించినందుకు అభినందించడంతో పాటు శుబాకాంక్షలు తెలియచేశారు. అదేవిధంగా గాండ్ల కులస్థులను ఆదుకోవాలని ఆయన కోరారు. ఇందుకు మంత్రులు సానుకూలంగా స్పందించినట్లుకన్నావరంహరిబాబు తెలిపారు.